1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 103 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 103 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Saturday 19 April 2026 PAGES : 8 PRICE : 3/-


## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి: ప్రధాని మోదీ

**లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం**

**బిల్లుపై మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి డివిజన్‌కు పట్టుబట్టిన విపక్షాలు**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 17)**

ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కీలక బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది.బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది ▶మిగతా 2లో

## అప్పుడు అమలు చేయాలని.. ఇప్పుడు వ్యతిరేకిస్తారా?



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**

మహిళా రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలని 2023లోనే డిమాండ్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని భాజపా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈరోజు ప్రతిపక్షాల తీరును క్షుణ్నంగా పరిశీలించాలి. అధికారంలో ఉన్నప్పుడు వారు చేయలేని పనిని ఈ ప్రభుత్వం చేస్తున్నందుకు విమర్శలు గుప్పిస్తున్నారు. ▶మిగతా 2లో

## వ్యాధుల ముందస్తు హెచ్చరికలకు డీఎండీసీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**



రాష్ట్రంలో వ్యాధులను ముందస్తుగా గుర్తించి సాంకేతికత ఆధారంగా సమర్థంగా కట్టడి చేసేందుకు ఏర్పాటు చేసిన డీఎండీసీ (డిసీజ్ మానిటరింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ సెంటర్)ని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గురువారం ప్రారంభించారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి సాంకేతికతతో వ్యాధులను ముందస్తుగా పసిగట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అవేర్‌తోనూ డీఎండీసీని అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు డీఎండీసీ ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ▶మిగతా 2లో

# లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు...

## విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్



**లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించని వైనం**

**అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు**

**మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు**

**కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలే కారణమన్న సీఎం చంద్రబాబు**

**ఇది మహిళలకు చేసిన ద్రోహమని వ్యాఖ్య**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశం మాత్రమే కాదని, పార్లమెంటులో సమాన ప్రాతినిధ్యం ఆశిస్తున్న లక్షలాది మంది మహిళలకు చేసిన ద్రోహమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తుంచుకుంటుందని హెచ్చరించారు.వివరాల్లోకి వెళితే, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం కాగా, ఆ మార్కును అందుకోకపోవడంతో బిల్లు వీగిపోయింది. 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరిణామంపై ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను రీపోస్ట్ చేస్తూ, మహిళా సాధికారతకు అడ్డుపడిన ప్రతిపక్షాల వైఖరిని ఆయన తప్పుబట్టారు. వారి చర్యల వల్ల దేశం ఒక చారిత్రక అవకాశాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైకాపా కాదు.. అదో గొడ్డలి పార్టీ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**

వైకాపా పేరు ఇప్పుడు గొడ్డలి పార్టీ అని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ అధినేత జగన్, నాయకులు ఏది మాట్లాడినా నరుకుతాం.. చంపుతాం.. అధికారంలోకి వస్తే పరిశ్రమల అంతు తేలుస్తామంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందుకే వైకాపాను గొడ్డలి పార్టీగా పిలుస్తున్నారని పేర్కొన్నారు. ▶మిగతా 2లో

## అల్లర్లు సృష్టించాలని జగన్ కుట్ర

**నిధులివ్వకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను ఆయనే అడ్డుకున్నారు**

**ఇప్పుడు దేశరక్షణకు ఉపయోగపడే కీలక ప్రాజెక్టును తరిమేస్తానంటున్నారు**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**



అవకాశం దొరికితే రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని వైకాపా అధినేత జగన్ కుట్రలు పన్నుతున్నారని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. వైకాపా హయాంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి నిధులివ్వకుండా జగన్ అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో హార్బర్ పనులు వేగవంతం కావడం, ప్రాజెక్టు పూర్తయ్యే దశకు చేరుకోవడాన్ని జీర్ణించుకోలేకే వైకాపా వాళ్లు దుష్ప్రచారాలకు తెగబడ్డారని దుయ్యబట్టారు. దేశ రక్షణకు ఉపయోగపడే సాగర్ డిఫెన్స్ సంస్థను తరిమేస్తానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను బట్టే ఆయనకు ఎంత దేశభక్తి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో కొల్లు రవీంద్ర గురువారం విలేకర్లతో మాట్లాడారు. "నెల్లూరు పర్యటనలో జగన్ అసహనం మరోసారి బయటపడింది. జీవో 217తో మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసిన వ్యక్తికి మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడే అర్హతే లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశాం' అని రవీంద్ర గుర్తుచేశారు. ▶మిగతా 2లో

## అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దు: పాక్‌కు భారత్ హెచ్చరిక



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 17)**

భారత అంతర్గత వ్యవహారాల్లో బయటివారు జోక్యం చేసుకోవద్దని విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను హెచ్చరించింది. డీలిమిటేషన్ బిల్లు పై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చింది. దేశానికి సంబంధించిన అంతర్గత విషయాల్లో చొరబడేందుకు చేసే యత్నాలను భారత్ ఎన్నటికీ సహించబోదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. దేశంలోని పరిపాలనా, శాసనపరమైన ప్రక్రియలకు సంబంధించిన నిర్ణయాలు సార్వభౌమత్వానికి సంబంధించిన విషయాలని.. వీటిలో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు ఎన్నికల సంఘానికి అధికారం కల్పించే ఒక నిబంధన డీలిమిటేషన్ బిల్లు 2026లో ఉంది. ఈ నిబంధనపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ ప్రవేశపెట్టిన ఈ డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబీ పేర్కొన్నారు.

## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్: 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి

**యూకేతో పాటు యూరప్ దేశాల్లో పర్యటించనున్న జగన్**



**పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు సీబీఐకి ఇవ్వాలని కోర్టు ఆదేశం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**

వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ▶మిగతా 2లో

## రూ.83 కోట్లతో 706 ఆలయాల అభివృద్ధి: మంత్రి ఆనం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 17)**



కూటమి పాలనలో నిధుల కొరత లేదని, రూ.83 కోట్లతో రాష్ట్రంలోని 706 ఆలయాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పెంచలకోన బ్రహ్మోత్సవాల సమీక్షలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 679 భజన మందిరాలను మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. త్వరలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మూడు సార్లు జరగడం ఆంధ్రులందరికీ గర్వకారణంగా ఉందన్నారు. 5,900 చిన్న ఆలయాల్లో ధూపదీప నైవేద్య ఖర్చుల కింద నెలకు (ఒక్కో ఆలయానికి) ▶మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి: ప్రధాని మోదీ

సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

# అప్పుడు అమలు చేయాలని.. ఇప్పుడు వ్యతిరేకిస్తారా?

2023లోనే మేం మహిళా రిజర్వేషన్ల అమలుకు పూర్తి మద్దతు పలికామని సోనియా గాంధీ ప్రకటించారు. మరి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. మోదీ ప్రభుత్వం 2023లో 106వ రాజ్యాంగ సవరణ బిల్లు పాస్ చేయడం ద్వారా ఈ దేశం దశాబ్దాల క్రితం మొదలుపెట్టిన ఒక ప్రయాణాన్ని సంపూర్ణం చేసింది. 2023లో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన లేకుండానే వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ రెండూ చేయకుండా.. అమలు చేయడానికి మీకెంత ధైర్యం అని ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లుకు అనుకూలంగా సోనియాగాంధీ పలుసార్లు ప్రకటనలు చేశారు. చేతల్లో మాత్రం మద్దతు ఇవ్వలేదు.

మహిళా రిజర్వేషన్ బిల్లు తొలిసారి 1996లో పార్లమెంటు ముందుకొచ్చింది. ఆ తర్వాత పదేళ్లపాటు యూపీఏ అధికారంలో ఉంది. 2010లో రాజ్యసభలో ఈ బిల్లు పాసైన తర్వాత నాలుగేళ్లపాటు వారు అధికారంలో ఉన్నప్పటికీ దాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టలేదు. దాన్నిబట్టి వారి నిబద్ధత ఏంటో తెలుస్తోంది. రాజ్యాంగాన్ని రాసి ఇప్పుడు ఈ మహత్తర ఘట్టానికి మార్గం వేసిన అంబేద్కర్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. అదే సమయంలో దేశంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన తండ్రికి బిడ్డగా నేను ఎంతో గర్విస్తున్నా. ఆస్తుల్లో మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు జాతీయస్థాయిలో చట్టం చేయడానికి ఏపీలో ఆడబిడ్డలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రాజ్యాంగ సవరణలు చేయకముందే మండలాలు, జిల్లా పరిషత్తుల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. దేశంలో తొలి మహిళా విశ్వవిద్యాలయం, 80వ దశకంలోనే మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటుచేసిన చరిత్ర కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుంది" అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# వ్యాధుల ముందస్తు హెచ్చరికలకు డీఎండీసీ

జారీ చేసింది. దీని ఏర్పాటుకు రూ.5.73 కోట్లు కేటాయించింది. ఈ కేంద్రం నిర్వహణకు డైరెక్టర్, ఎపిడెమియాలజిస్టు, బయోస్టాటిస్టీషియన్, జీఐఎస్ నిపుణులు, డేటా సైంటిస్టులు, ఇంజినీర్లు తదితర 13 పోస్టులను మంజూరు చేసింది. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రాం (ఐడీఎస్‌పీ) కింద వ్యాధుల అంచనా, విశ్లేషణ, నిర్ణయాల్లో ఆధునిక సాంకేతిక వినియోగం దిశగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొంది. దీనికి నోడల్ ఏజెన్సీగా ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వ్యవహరిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కేంద్రం పనితీరు పర్యవేక్షణ, ఫలితాల సమీక్షకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం బలోపేతానికి శిక్షణ, పరిశోధన, సాంకేతిక సహకారం కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకూ అనుమతి ఇచ్చింది.త్వరలో ఫోరెన్సిక్ నర్సింగ్ కోర్సు: ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైద్య కళాశాలల్లో బీఎస్సీ ఫ్యామిలీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫోరెన్సిక్ నర్సింగ్ కోర్సులను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. బయోఫిజిక్స్ కోర్సులు ఐఐటీ చెన్నై, దిల్లీ సహకారంతో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, వర్సిటీ రిజిస్ట్రార్ సాయిసుధీర్, ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ లక్ష్మీసూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కాదు.. అదో గొడ్డలి పార్టీ

రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ "ప్రజాప్రతినిధులు ఎవరైనా ఇలా మాట్లాడతారా? మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెట్టుబడిదారులను బెదిరించామా? తప్పులు ఉంటే చెప్పాం పరిశ్రమలు వస్తే రాజకీయ ఉనికిని కోల్పోతామనే భయం జగన్‌లో ఉంది. మతి చలించి మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ పరిశ్రమలను పారదోలారు. అధికారం లేనప్పుడు పరిశ్రమలు వస్తుంటే భయపెడుతున్నారు. యువతకు ఉద్యోగాలు వస్తే కూటమి ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే బెదిరిస్తున్నారు. ఇలాంటి బెదిరింపులకు పారిశ్రామికవేత్తలు భయపడరు" అని తెలిపారు.

**రాజకీయ ఉనికి కోసమే..**

"రాజకీయ ఉనికి కోసమే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై జగన్ మాట్లాడుతున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన రూ.122 కోట్లను జగన్ పక్కదారి పట్టించారు. దీన్ని అసంపూర్తిగా వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తిచేశాం. జగన్ హయాంలో పోర్టు గుత్తేదారు సంస్థలను బెదిరించి షేర్లను మార్చుకున్నారు. మత్స్యకారులతో గానీ, బోట్లతో గానీ సాగర్ డిఫెన్స్‌కు సంబంధం లేదు. 114.13 ఎకరాల్లో 28.5 ఎకరాలే సాగర్ డిఫెన్స్‌కు ఇచ్చాం. వీటిలో 7.58 ఎకరాలే ఫిషింగ్ హార్బర్‌కు సంబంధించిన భూములు. తీరప్రాంతం 909 మీటర్లు ఉండగా.. 150 మీటర్లే ఆ కంపెనీకి కేటాయించాం. దీంతో ఎవరికీ నష్టం లేదు. ఉద్యోగాలు రావడం వల్ల మత్స్యకారులకు ప్రయోజనం కలుగుతుంది" అని వెల్లడించారు.

# యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్: 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి

సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

# రూ.83 కోట్లతో 706 ఆలయాల అభివృద్ధి: మంత్రి ఆనం

రూ.10 వేల చొప్పున రూ.6.17 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. కూటమి పాలనలో గ్రామాల్లోని ఆలయాలకు భక్తుల తాకిడి 70 నుంచి 75 శాతం పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు తనతో పాటు హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కమిటీని సీఎం నియమించారని పేర్కొన్నారు.

# అల్లర్లు సృష్టించాలని జగన్ కుట్ర

**జగన్ నిర్లక్ష్యం వల్లే గస్తీ మెరైన్ బోట్లు మూలనపడ్డాయి**

"సముద్రగస్తీ విషయంలో జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. 2017లో ఇతర రాష్ట్రాల బోట్లు మన సరిహద్దుల్లోకి రాకుండా మెరైన్ బోట్లు గస్తీ కాసేవి. 2019 తర్వాత వాటి నిర్వహణ, మరమ్మతులకు జగన్ నిధులివ్వకపోవడం, సిబ్బందిని తొలగించడంతో అవి మూలనపడ్డాయి. తమిళనాడు మత్స్యకారులు వచ్చి మన మత్స్య సంపదను దోచుకుపోతున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన వెంటనే చంద్రబాబు, లోకేశ్ అప్రమత్తమై, స్పీడ్‌బోట్లు ఏర్పాటుచేసి గస్తీని పటిష్ఠం చేశారు. తమిళనాడు బోట్ల విడుదల విషయంలో లోకేశ్‌పై నిందలు వేస్తూ జగన్ దుష్ప్రచారాలు చేస్తున్నారు. తామే పరిష్కరించుకుంటామని మత్స్యకార గ్రామాల ప్రజలు చెప్పడంతోనే వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఈ అంశంపై ముందుకెళ్లాం" అని రవీంద్ర వివరించారు.

**కేంద్రం అనుమతితోనే సాగర్ డిఫెన్స్‌కు భూ కేటాయింపులు**


కేంద్రప్రభుత్వ అనుమతితోనే జువ్వలదిన్నె హార్బర్‌లో సాగర్ డిఫెన్స్ సంస్థకు భూమి కేటాయించామని మంత్రి స్పష్టం చేశారు. "మొత్తం హార్బర్‌నే సాగర్ డిఫెన్స్‌కు ఇచ్చేస్తున్నారంటూ జగన్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ సంస్థకు 170 మీటర్లే కేటాయించారు. అవగాహన లేకుండా ఆయన ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారు. సాగర్ డిఫెన్స్ దేశ రక్షణకు ఉపయోగపడే కీలక ప్రాజెక్టు. భారత సముద్రతీర భద్రతను బలోపేతం చేయడంలో ఈ సంస్థ పరిశోధనలు ఉపయోగపడనున్నాయి. మన సైనికులకు మేలు చేస్తాయి. ఇలాంటి సంస్థను తరిమికొట్టాలనుకోవడాన్ని బట్టే జగన్ వ్యక్తిత్వమేంటో అర్థం చేసుకోవచ్చు" అని రవీంద్ర మండిపడ్డారు. మత్స్యకారులకు పింఛను, వేటనిషేధ సమయంలో ఆర్థికసాయం చంద్రబాబు హయాంలోనే ప్రారంభమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

**మత్స్యకారులు కోరితే విచారణ**

అంతకుముందు సచివాలయంలో మంత్రి రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ.. తమిళనాడు బోటును వదిలేశారన్న అంశంపై మత్స్యకారులు కోరితే విచారణ జరిపిస్తామని తెలిపారు. "తమిళనాడు మత్స్యకారులు స్పీడ్ బోట్లతో వచ్చి.. మన వాళ్లకు ఇబ్బంది కలిగిస్తున్న విషయం తెలియగానే రూ.1.20 కోట్ల విలువ చేసే బోట్లను ఏర్పాటు చేశాం. జూన్‌నాటికి మత్స్యకారుల భాగస్వామ్యంతో మరికొన్ని బోట్లు ఏర్పాటు చేస్తాం. మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలోని బోట్లకు మరమ్మతులు చేయనున్నాం. స్థానిక మత్స్యకారులు సమావేశం పెట్టుకుంటే దాన్ని రాజకీయాలకు వాడుకోవాలని చూస్తున్నారు" అని విమర్శించారు.

# అగ్ని ప్రమాదాల పై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

అగ్నిమాపక వారోత్సవాలు-2026, కార్యక్రమంలో భాగముగా శుక్రవారం ఒంగోలు మండలం, పెళ్లూరు గ్రామంలో గల శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీ బాలుర విభాగము, నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్, కొప్పోలు గ్రామం నందు గల సిబ్బంది , విద్యార్థులకు అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, పొగ పీల్చుకొని స్పృహతప్పి పడిపోయిన విద్యార్థులను ఏవిధంగా రక్షించాలి వారికి ముందుగా ఫస్ట్ ఎయిడ్ ఏ విధంగా చేయాలి అను కార్యక్రమముపై విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చి డెమో ద్వారా వారికీ అవగాహన కల్పించడం అయినది. గృహములలో జరుగు అగ్ని ప్రమాదములు వంటగ్యాస్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్ వంటివి జరిగినప్పుడు ప్రాథమిక దశ లోనే ఫైర్ ఎక్సటింగుషర్స్ తో ఏ విధముగా నివారించావచ్చునో ఐజుమీా ద్వారా వారికీ అవగాహన కల్పించడం అయినది. తరువాత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు కరపత్రములు పంపిణీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# వేటపాలెంలో 40 ఆటోలతో ర్యాలీని చేపట్టిన ఎస్ఐ జనార్ధన్







(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 17)

వేటపాలెంలో ఎస్ఐ జనార్ధన్ ఆధ్వర్యంలో శిరోరక్ష - ప్రాణ రక్ష కార్యక్రమంలో భాగంగా 40 ఆటో లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జనార్ధన్ పాల్గొని శిరోరక్ష- ప్రాణ రక్ష వాల్ పోస్టర్ లను బస్సులు, ఆటోలకు స్వయంగా అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే ప్రమాద సమయంలో అది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని చెప్పారు. దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మాత్రమే కాకుండా ఏ పని మీద బయటకు వచ్చిన హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ వినియోగించాలని సూచించారు. హెల్మెట్ లేకపోవటం వల్లనే చాలామంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని ఎస్ఐ జనార్దన్ చెప్పారు.

# ఉపాధి హామీలో రూ.3.93 లక్షల రికవరీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 17)

స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీవో పి సుజాత అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీలలో 2026 జనవరి 5 నుండి 2026 ఫిబ్రవరి 3వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, సభలో గుర్తించిన అంశాల మీద ప్రజా వేదికలో గ్రామాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పనులు జరిగే ప్రదేశంలో నీరు,నీడ, ప్రథమ చికిత్సకు సంబంధించిన ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల వారిగా గుర్తించిన అంశాలను పరిశీలించి పని కొలతలలో వ్యత్యాసం వచ్చిన వాటికి ఫైన్ లు వేశారు. మండలం నందు మేజర్‌గా మాస్టర్ తప్పిదాలు ద్వారా వచ్చిన మొత్తం రూ.2,35,261, ఫైన్‌ల ద్వారా రూ1,58,000 మొత్తం రూ.3,93,261లు ఫైన్‌లు వేశారు. పండ్ల తోటల పెంపకంలో మొక్కలు లేని చోట, మొక్కలు చనిపోయిన చోట హార్టికల్చర్ ఆఫీసర్ రిపోర్టు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పి ఈ మల్లికార్జున, ఏపీడి శ్రీనివాసరావు, ఏపీఓ సుధాకర్, ఈసీ కోటేశ్వరరావు, టిఏలు, ఎఫ్‌ఏలు, తదితరులు పాల్గొన్నారు.


# జనగణన ప్రక్రియలో ఓటీపీలు, బ్యాంక్ వివరాలు అడగరు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 17)

భారత జనగణన - 2027 కార్యక్రమం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు స్వయం ఇండ్ల గణన మొదటి దశ నిర్వహించబడుతుందని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. అనంతరం మే 1 నుండి మే 30 వరకు ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించబడుతుంది. ఈ క్రమంలో మే 1వ తేదీ నుండి గణనకర్తలు (సచివాలయ ఉద్యోగులు) ఇంటింటికి వెళ్లి గృహ జాబితా సేకరిస్తారు. స్వయం గణన ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ భారత జనగణన పోర్టల్‌లో లాగిన్ అయి, అందులో అడిగిన వివరాలను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. రెగ్యులర్ ఇండ్ల గణన సందర్భంగా మే 1 నుండి 30 వరకు గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని, వారు అడిగిన సమాచారాన్ని సమగ్రంగా అందించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా గణనకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు , బ్యాంక్ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత గోప్య సమాచారం, సర్టిఫికెట్లు అడగరని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జనగణన పేరుతో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మోసాలకు పాల్పడే వ్యక్తుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్ లేదా ఇతర మార్గాల ద్వారా ఎవరైనా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దన్నారు. ప్రజల సహకారంతోనే జనగణన కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో టి రాంభూపాల్‌రెడ్డి, పి అఖండ్ కుమార్, టి సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.







ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

18.04.26 శనివారం


# భూ బాధితులకు అండగా జనసేన, వైసీపీ

# భూ అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి



భూ బాధితులకు అండగా జనసేన, వైసీపీ
భూ అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి
ఆక్రమిత భూములను పరిశీలించిన
జనసేన ఇన్ఛార్జి ఇమ్మడి, వైసీపీ ఇన్ఛార్జి అన్నా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 17)

మా భూములను ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఆక్రమిస్తున్నారని వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట గురువారం పెద్ద సంఖ్యలో బాధితులు ధర్నాకు దిగారు. అనంతరం వారు కలెక్టర్ ఎం విజయ సునీతకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రం మార్కాపురం - తర్లుపాడు రహదారిలోని అల్లూరి పోలేరమ్మ దేవాలయం వెనుక 2009లో సర్వే నెంబర్ 1లోని పట్టా భూమిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు జరిపారని బాధితులు తెలిపారు. ఆ సమయంలో తాము కొనుగోలు చేశామన్నారు. ఇటీవల గిద్దలూరుకు చెందిన ఓ వ్యక్తి వచ్చి ఆ భూమి తనదని చెప్పి ఆక్రమించినట్లు ఫిర్యాదు చేశారు. ఎలాంటి ఆధారాల్లేకపోయినా తమ భూములను రాత్రికి రాత్రే దున్నించినట్లు వాపోయారు. తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం వెనుక సుమారు 240 మంది కుటుంబాలకు చెందిన 12 ఎకరాల విలువైన భూమిని అక్రమంగా ఆక్రమించారని బాధితులు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ కబ్జా జరిగిన స్థలాన్ని పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. దాదాపు రూ.20 కోట్లకు పైగా విలువ ఉన్న భూమిని కబ్జా చేయడాని ఖండిస్తున్నామన్నారు. మార్కాపురం జిల్లా కోసం పోరాటాలు చేసి జిల్లాను దక్కించుకుంటే జిల్లా ఏర్పడిన తర్వాత నుండి మార్కాపురంలో భూ కబ్జాల ఫిర్యాదులు వస్తున్నాయని, కష్టపడి సంపాదించుకున్న ప్రజల భూములను కొందరు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. కబ్జాదారులు ఇప్పటికైనా స్పందించి మారనిచో ప్రజల తిరుగుబాటును చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఇమ్మడి కాశీనాథ్ కబ్జా సమయంలో తొలగించిన హద్దులను తిరిగి స్థాపించారు.

**భూకబ్జాదారులు పెట్రేగిపోతున్నారు....**
**బాధితులకు అండగా ఉంటా**
**మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి అన్నా రాంబాబు**

మార్కాపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆఫీస్ సమీపంలో పెట్రేగిపోతున్న భూకబ్జా దారులు అక్రమాలకు పాల్పడుతున్నారని, బాధితులకు వైసీపీ పార్టీ తరుపున అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు అన్నారు. నూతన జిల్లా ఏర్పడడంతో భూములకు అమాంతం రేట్లు పెరిగాయన్నారు. దీంతో భూకబ్జాదారులు జిల్లా హెడ్ క్వార్టర్ నందు కొమ్ముకాచుకుని కూర్చున్నారని అన్నారు. మార్కాపురం-తర్లపాడు రహదారిలోని అల్లూరి పోలేరమ్మ దేవాలయం వెనుక 2009లో పట్టా భూమిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు జరపారన్నారు. ఇటీవల గిద్దలూరుకు చెందిన వ్యక్తి వచ్చి ఆ భూమిని తనదని చెప్పి ఆక్రమించినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 1లో పట్టపగలు 240 ప్లాట్లలో రాళ్లు తీసివేసి చదును చేసిన కబ్జా చేయడం దారుణమన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగానే ఇంతటి భూ కబ్జా జరుగుతున్నా అటు ప్రభుత్వం, ఇటు రెవిన్యూ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని మండిపడ్డారు. నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేసే ప్రయత్నం చేశారన్నారు. ప్లాట్లలో రాళ్లు పీకేయడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఆందోళన చెందాల్సిన



అవసరం లేదన్నారు. బాధితులకు తాను అండగా నిలుస్తానని అన్నా రాంబాబు భరోసా కల్పించారు. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా భూములు కాజేయాలని చూసే భూ కబ్జాదారుల పై కఠినంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 17)

ఉండవల్లిలోని ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన (తరువాయి 4లో...)

## జల హారతి పనుల పై నిర్లక్ష్యం తగదు

అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత




4

## చిన్న చెరువు అలుగు కబ్జాకు రంగం సిద్ధం

కబ్జాదారుడిని హెచ్చరించామన్న ఇరిగేషన్ ఏఈ
పూర్తి వివరాలు రెండు రోజుల్లో తెలియజేస్తానన్న ఏఈ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 17)


పొదిలి పట్టణంలో ఏ ప్రభుత్వ స్థలం కనిపించినా దానిని కబ్జా చేసేందుకు భూ కబ్జాదారులు వెనకడుగు వేయరు. అధికారులు ఎలాగూ పట్టించుకోరన్న ధైర్యం ఇక్కడి భూ కబ్జాదారులకు బాగానే ఉంది. వాగులు, వంకలు ఇలా ఏ భూమి అయినా సరే ఇట్టే



4

## ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

జనగణన-2027 ప్రక్రియ 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజాబాబు తన క్యాంపు కార్యాలయంలో 'స్వీయ గణన' (తరువాయి 4లో...)

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే పల్లెనిద్ర

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఏప్రిల్ 17)

ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన మద్దిపూడి మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రస్తావించిన సమస్యలను ఓపికతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులతోనూ కలెక్టర్ ప్రత్యేకంగా ముచ్చటించారు. గ్రామ అభివృద్ధిలో, ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహణలో ప్రజల కూడా తమ వంతు బాధ్యత నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.




**గ్రామ సమస్యలు ఇవీ...** మండల పరిధిలో రెండు ప్రధాన చెరువులు ఉన్నాయి. ఈ రెండు చెరువులకు పూర్తి స్థాయిలో నీటిని నింపినట్లయితే మండల పరిధిలోని అన్నీ గ్రామాలకు తాగు, సాగునీటికి సమస్య ఉండదు. అలాగే ఈ గ్రామంలో సైడు కాలువలను నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం కంది పంట దిగుబడి బాగా వచ్చింది. గోతాల కొరతతో కొనుగోలు కేంద్రంలో కందులు కొనుగోలు చేయడం ఆలస్యం అవుతోందన్నారు. గుండ్లసముద్రం గ్రామంలో పశువుల మేత పోరంబోకు భూములు చాలా వరకు ఆక్రమణకు గురికావడం జరిగింది. ఆ భూములను సంరక్షించి పేద ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌టి రాజుపాలెంలో సుమారు 40 ఎస్‌టి కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. కొద్ది పాటి వర్షాలు కురిసినా ఈ ప్రాంతం మునిగిపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. మా రోడ్డును మెరక చేసి రాక పోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్థులు అభ్యర్థించారు. తన పేరు అరుణ. పెళ్లి అయి 12 సంవత్సరాలు అయింది. తన వివరాలు హౌస్ మ్యాపింగ్‌లో మా తండ్రి వివరాలతో మ్యాపింగ్ అయినందున తన కుటుంబానికి తల్లికి వందనం వంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా మా గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, గ్రామంలో నీటి సరఫరా ఎప్పుడైనా ఆగినప్పుడు సంబంధిత ట్యాంకు నుండి నీటిని తెచ్చుకునేలా అవసరమైన సౌకర్యం కల్పించాలని కోరారు. (తరువాయి 4లో...)

## ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్ల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట విజయవాడ ఎలెక్షన్ సెల్ డిప్యూటీ సిఈఓ ఎస్ ఆంజనేయులు, డిఆర్ఓ చిన ఓబులేసు, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాస రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సెల్ సెక్రటరీగా పివి అనిల్ కుమార్ బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 17)

వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ సెక్రటరీగా పివి అనిల్ కుమార్ ఎంపిక కావడం పట్ల జిల్లా రాజకీయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ వచ్చిన అనిల్ కుమార్‌కు ఈ బాధ్యతలు రావడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ తనకు అప్పగించిన బాధ్యతపై స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచిందని, పార్టీ బలోపేతానికి కట్టుదిట్టంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రత్యేకంగా బీసీ వర్గాల సంక్షేమం, పార్టీ విస్తరణపై దృష్టి సారిస్తూ గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం తన ప్రధాన లక్ష్యంగా ఉండనుందని వెల్లడించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు అనిల్ కుమార్ నియామకంపై స్పందిస్తూ, ఆయన నాయకత్వంలో బీసీ సెల్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ, కార్యకర్తలకు మరింత ఉత్సాహం నింపుతారని తెలిపారు. ఈ నియామకం ద్వారా ప్రకాశం జిల్లాలో వైఎస్సార్‌సీపీ మరింత బలపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బద్వేల్‌లో కనకదుర్గమ్మ విశేష అలంకరణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 17)

చైత్రమాసం శుక్రవారం అమావాస్య సందర్భంగా బద్వేల్‌లోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను విశేషంగా అలంకరించారు. గుమ్మడికాయలు, నిమ్మకాయల దండలు, మల్లె, బంతి పూలతో చేసిన ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారిని వందలాది గుమ్మడికాయలతో అలంకరించి, కొన్నింటిని కమలాకారంలో తీర్చిదిద్దగా, నిమ్మకాయల మాలలు దిష్టి నివారణకు ఏర్పాటు చేశారు. అలాగే పూలతో, ఆకులతో చేసిన అలంకరణ మధ్య అమ్మవారి తేజోవంతమైన రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా దేవాలయానికి భారీగా భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక అలంకరణ ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే పల్లెనిద్ర









గ్రామంలో స్మశాన వాటికకు వెళ్ళే దారిని సిమెంటు రోడ్డు వేయాలని కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో కొంత భూమి 22ఏ లో కలిసిందన్నారు. 22ఏ నుండి ఆ భూమిని తొలగించాలని కోరారు. అవసరాలకు అమ్ముకోలేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. గుండ్ల సముద్రం మాదిగ పల్లెకు స్మశాన వాటికకు భూమి కేటాయించాలని కోరారు. ప్రజలు వివరించిన సమస్యలన్నింటిని కలెక్టర్ జాగ్రత్తగా విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ డి హిమవంశీ, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. దీనికి ముందుగా గ్రామంలో ఆయన పర్యటించి అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఇటీవల నిర్మించిన అంతర్గత సిమెంటు రోడ్డు నాణ్యత పరీక్ష ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. మర్రిపూడి గ్రామంలో రీ సర్వే జరుగుతున్న తీరును కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. యానం నరసింహ, యానం గురవయ్య, యానం నాగయ్య భూములను అధికారులు రీసర్వే చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలోనే ఈకేవైసీ చేయాలని, రైతుల సమక్షంలోనే ఈ మొత్తం ప్రక్రియ నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపిపి వాకా వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జల హారతి పనుల పై నిర్లక్ష్యం తగదు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 17)

జల ధార - జల హారతి పనుల పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కనిగిరిలో ఈ కార్యక్రమం పై అధికారులు, ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనిగిరిలోని 6 మండలాల్లో ఉన్న 134 చెరువుల్లో చేపట్టాల్సిన పనుల పై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం జిల్లాలో 5 మండలాలను తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించగా వాటిలో 4 మండలాలు కనిగిరిలోనే ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చెరువుల్లోని జిల్లా కంప, పూడిక తీత పనులపై ఎంపీడీవోలు, బివిజిరామ్‌జీ పథకం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేస్తే వచ్చే వర్షాకాలంలో చెరువులు నీటితో కళ కళలాడుతాయన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. బీవీజీరామ్‌జీ, సిఎస్ఆర్ ఫండ్స్, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను వివరించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక ప్రకారం ఈ పనులు చేపట్టినట్లయితే భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, కనిగిరి ఇంచార్జ్ ఆర్డీవో శివరామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిన్న చెరువు అలుగు కబ్జాకు రంగం సిద్ధం



దానిని దున్ని చదును చేసి మరీ విక్రయించడం భుకబ్జాదారులకు అలవాటుగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పొదిలి పట్టణంలోని చిన్న బస్టాండ్ సమీపంలోని దర్గా పక్కన ఓ పాలకేంద్రం ఎదురుగా ఉన్న చిన్న చెరువు అలుగు వాగును కొందరు భూకబ్జాదారులు పూడ్చి వేసి ఫ్లాటుగా మార్చారు. శుక్రవారం ఈ భూ కబ్జా పై సోషల్ మీడియాలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధి ప్రచురించడంతో ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన స్థలం వద్దకు వెళ్ళి సదరు భూమిని చదును చేసి ఫ్లాటుగా మార్చిన వారిని హెచ్చరించినట్లు సమాచారం. అయితే ఇదే విషయం పై షణ్ముఖ వెలుగు ప్రతినిధి ఇరిగేషన్ ఏఈ నవీన్‌ను వివరణ కోరగా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టింగ్ పై వెంటనే స్పందించి తన సిబ్బందిని పంపించి వాగును పూడ్చి న వారిని హెచ్చరించామన్నారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలు మీడియాకు తెలియజేస్తామని, అవసరమైతే భూ కబ్జాదారుడి పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వాగు ను రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరి ఆ దిశగా ఇరిగేషన్ అధికారులు అడుగులు వేస్తారో లేదో తెలియాలంటే రెండు రోజులు వేచి చూడాల్సిందే మరి....!!

## బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 17)

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని మాపక కేంద్ర ఆధ్వర్యంలో 4వ రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బరెడ్డి అధ్యక్షత వహించారు. అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు కరపత్రాలు పంచి అగ్నిప్రమాదాల నివారణ, వాటిని ఆర్పే పద్ధతులపై వివరణ ఇచ్చారు. అలాగే పై అంతస్తుల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులను తాడుతో సురక్షితంగా క్రిందికి దింపే విధానం ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో ఇవ్వాల్సిన ప్రథమ చికిత్సపై కూడా అవగాహన కల్పించారు. మహిళా ఉపాధ్యాయులకు గ్యాస్ సిలిండర్ల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వేసవి కాలంలో చెరువులు, నీటి కుంటల్లో ఈత కొట్టేటప్పుడు పాటించాల్సిన భద్రతా సూచనలు, జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.





## ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి



కింద తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన–2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రజలు తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా ఈ నెల 16 నుండి 30వ తేదీ వరకు 15 రోజుల పాటు షెడ్యూల్ జారీ చేయడమైనదన్నారు. అందులో భాగంగా తాను స్వయంగా 'స్వీయ గణన' కార్యక్రమం నిర్వహణలో భాగంగా తన కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ఈ జనగణన కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, జనగణన నమోదు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వారి కుమార్తె భవ్య నందిని ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు గత వైసిపి అరాచకపాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని సైతం చేసిన "యువగళం పాదయాత్ర" గేమ్ చేంజర్‌గా మారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తోడ్పడిందని, నారా లోకేష్ బాబు, పార్టీ కార్యకర్తల కోసం "కార్యకర్తల సంక్షేమ నిధి" ఏర్పాటుచేసి దెబ్బతిన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలుగుదేశం పార్టీలో ఇటీవల కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు.

## జాతీయ రహదారి పై ప్రమాదానికి గురైన సిమెంట్ ట్యాంకర్



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఏప్రిల్ 17)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలో జాతీయ రహదారి 67 పై శుక్రవారం ఒక సిమెంట్ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. రహదారి పక్కన ఉన్న కల్వర్టు కుంగిపోవడంతో ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. డ్రైవర్ సహా ఇతరులకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# వార్ నుంచి నీలిజెండాగా మారిన విప్లవ మూర్తి

## శివ సాగర్ 14వ స్మారక కార్యక్రమంలో దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
పీపుల్స్ వార్ వస్థాపకులైన కేజీ సత్యమూర్తి వార్‌ని వదిలేసి నీలి జెండా పట్టరాని విరసం శవాపేటికగా మారిందని దళిత కవిత్వాన్నికి జీవనదిగా మారిన విప్లవమూర్తి సత్యమూర్తి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం నివాళులు అర్పించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన విప్లవ మూర్తి కేజీ సత్యమూర్తి 14వ స్మారక కార్యక్రమంలో నీలం నాగేంద్రం మాట్లాడారు. కొండపల్లి సీతారామయ్య తో కలిసి ప్యూపిల్స్ వార్ స్థాపించిన విప్లవ యోధుడు సత్యమూర్తి బెంగాల్ లో ప్రారంబమైన నక్సల్బరి ఉద్యమానికి ఆకర్షితుడైనా 1970 లో ప్యూపిల్స్ వార్ ను స్థాపించారు. శివసాగర్ అనే కలం పేరుతో ఉద్యమం నెల బాలీదు, అంబేద్కర్ సూర్యుడు, గెరెల్లా లాంటి రచనలు చేసారు. ఎమర్జెన్సీ కాలంలోని కొండపల్లి సీత్రమాయ్య అరెస్ట్ అయిన కాలం లోనూ విప్లవ పోరాటం కొనసాగించటం లోనూ కీలకం వహించారు. 1990లో విరసం సభల్లో అంబేద్కర్, కులశీ ఎజెండా ను పీపులశ్వర్ ఒప్పుకోనందుకు నీరసంగా సత్యమూర్తి పార్టీ నుండి బయటకి వచ్చారు. 1991 జనవరి 15 న ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం దళితుల భూ పోరాటం పై అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కారణం బలరాం బాంబూలతో దాడి వ్యతిరేఖ ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు. తరువాత చిలకలూరిపేట బస్సు దహనం కేసులో చలపతి విజయ్ వర్ధనంల మరణ శిక్షను రద్దు కోరుతూ మహా ఉద్యమాన్ని నడిపారన్నారు. నక్సలైట్ ఉద్యమ పితామహుడైన చార్ మంజుంధార్ లాగా విప్లవ పోయేబసాగిస్తున్న కేజీ సత్యమూర్తిని అగ్రకుల వార్ నాయకులు దళితుడు అనే కారణంతో తొలగించారు. ఒక చేత్తో పెన్ను మరొక చేత్తో గన్ పట్టిన సత్య మూర్తి విప్లవ మనువాదులకు కొరకరాని కొయ్యగా మారరన్నారు. అగ్రహారం గా మారిన విప్లవ రచయితల సంఘాన్ని శవాపేటికగా సత్యమూర్తి అభివర్ణించారన్నారు. దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావుతో కలిసి కొంత కాలం రాష్ట్రం లో దళిత సభలల్లో పాల్గొన్నారు. అలాగే ఎదురీత,నలుపు ఏకలవ్య అనే పత్రికలు స్థాపించి విప్లవ పార్టీ లకు ఛాలెంజ్ విసిరి భారత్దేదాం లో వర్గాపోరాటలతో పాటు కుల నిరమూలాన పోరాటాలు చేయాలనీ ఛాలెంజ్ విసిరారు అన్నారు. మార్క్స్, లెనిన్‌లతో పాటు అంబేద్కర్‌ని అధ్యయనం చేయాలని అంబేద్కర్ ఎజెండగా దళితుల సమస్యల పై పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. చుండూరు ఉద్యమంలోను తరువాత బహుజన సమాజా పార్టీలో కీలకంగా పనిచేసారన్నారు. ఆయుధ యుద్ధంతో పాటు దళిత బహుజన సాంస్కృత విప్లవాన్ని నడిపించిన నీల్-లాల్ నిజమైన జెండా కేజీ సత్యమూర్తి మాత్రమే అన్నారు. దళితుడు అయిన కారణంతో అగ్రకుల విప్లవ పార్టీలచే బహిష్కరిచబడిన కేజీ సతీమూర్తి దళితులకి చేగువేరా అని నీలం నాగేంద్రం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు పాలేటి కోటేశ్వరరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, వివిధ సంఘ నాయకులు మేడికొండ మురళి, పోలా జీవరత్నం, తదితరులు ఉన్నారు.

## మూడు జిల్లాల్లో వరుస దొంగతనాలు చేసిన వ్యక్తి అరెస్ట్

### బంగారు నగలు, వెండి వస్తువులు స్వాధీనం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
ప్రకాశం, పల్నాడు, కృష్ణ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన నిందితుడు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడు గ్రామానికి చెందిన మల్లిరెడ్డి నరేంద్రరెడ్డి పగటి సమయంలో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. సదరు నిందితుడిని ఒంగోలు సీసీఎస్ పోలీసుల సహకారంతో ఒంగోలు టౌన్ డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాలూకా సీఐ టి విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ వి హరిబాబు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం సుమారు రూ.10 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో సుమారు 110 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 60 గ్రాముల వెండి వస్తువులు ఉంటుందన్నారు. అలాగే, ఒంగోలు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, టీచర్స్ కాలనీలలో జరిగిన దొంగతనాలకు సంబంధించిన 44 గ్రాముల బంగారు ఆభరణాలను నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టిన రసీదులను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒంగోలు తాలూకా పరిధిలో రెండు కేసులు, గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, అలాగే నరసరావుపేట రూరల్ ప్రాంతంలో కూడా ఇదే తరహాలో పగటిపూట తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అదే విధంగా నరసరావుపేట రూరల్ పరిధిలో ఒక బంగారు గొలుసు, ఒక నల్లపూసల గొలుసు, రెండు చెవిపోగులు, ఒక ఉంగరం మొత్తం సుమారు 66 గ్రాములు. అదే విధంగా ఒంగోలు టీచర్స్ కాలనీ పరిధిలో వెండి గంధపు గిన్నె, వెండి గ్లాసు, చిన్న వెండి స్పూన్, మొత్తం సుమారు 60 గ్రాములు వరకు ఉంటుందన్నారు. అరెస్టు చేసిన నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తాలూకా సీఐ విజయ్ కృష్ణ, సీసీఎస్ సిఐ భీమా నాయక్, ఎస్ఐ హరిబాబు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా యువతరం పోరాడాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
దేశంలో ఫాసిస్ట్ పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత గత కాలపు ప్రేతాలయ సంస్కృతి సమాజంలో విచ్చలవిడిగా విస్తరిస్తుందని, సామ్రాజ్యవాద సంస్కృతి మరింత బలోపేతం కావడంతో యువతరం నిర్వీర్యం అవుతుంది. డ్రగ్స్, మత్తు పదార్థాలు అలవాటై సామాజిక స్పృహను యువతరం కోల్పోతుందని అందువలన యువతరం డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సి నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు సందర్భంగా ఒంగోలు నగరంలో చర్చి సెంటర్, సివిఎన్ రీడింగ్ రూమ్ సెంటర్ తదితర ప్రాంతాలలో ప్రచార క్యాంప్ నిర్వహించారు. అరుణోదయ కళాకారులు డప్పు డాన్సులతో, సాంస్కృతిక నృత్యాలతో ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలోకి సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రవేశించి, మన దేశ సంప్రదాయాలు, సాహిత్యం, జానపద కళారూపాలు, శ్రమజీవుల ఆట, పాటలు అంతరించిపోతున్నాయని ఆవేదన చెందారు.. ప్రతిరోజు టీవి ల్లో ప్రసారమయ్యే సీరియల్స్, సినిమాలు, రియాల్టీ షోలు విద్యార్థులను, యువతలను చెడు మార్గం పట్టిస్తున్నాయని, వీటికీ వ్యతిరేకంగా అరుణోదయ ప్రచారం చేస్తూ, విష సంస్కృతి వలన జరుగు ప్రమాదాలను ప్రజలకు వివరిస్తుందన్నారు. ఈ క్రమంలో ఈనెల 19 తారీఖున ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం జరుగు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని అరుణోదయ కళాకారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్, అరుణోదయ కళాకారులు జి శ్రీనివాస్, సుజాత, జయలక్ష్మి, లక్ష్మీ కళ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్, మోజెష్, తదితర కళాకారులు పాల్గొన్నారు.





## ఒంగోలులో 148 గదులతో ఫైవ్ స్టార్ హోటల్

### నగర సమీపంలో ఏర్పాటుకు ముందుకొచ్చిన రవిప్రియ హాస్పిటాలిటీస్ సంస్థ
### రూ.100 కోట్లకు పైగా ఖర్చుతో నిర్మాణం
### పలు ప్రోత్సాహకాలు ఇవ్వనున్న ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
వేగంగా విస్తరిస్తున్న ఒంగోలు నగరంలో ఆతిథ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. ఇప్పటికే నిర్మాణరంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన రవి ప్రియ హాస్పిటాలిటీస్ సంస్థ తాజాగా నగర సమీపంలోని చదలవాడలో సుమారు 100 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో 148 గదులతో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు రవి ప్రియ సంస్థ సమర్పించిన ప్రతిపాదనలకు మార్చి 28న నిర్వహించిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో అనుమతి లభించింది. పలు ప్రోత్సాహకాలు అందించాలని పర్యాటక శాఖకు సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో దీనికి రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 కింద పలు రాయితీలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి మూలనిధి పెట్టుబడి, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ ఛార్జీలు, తదితర అంశాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నారు. ఈ హోటల్‌లో 300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సంస్థ చైర్మన్ కంది రవిశంకర్ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలపై చర్చించారు.



## నూకసానికి పదవి రావడం పై హర్షం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 17)




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో డాక్టర్ నూకసాని బాలాజీకి తెలుగుదేశం పార్టీ రావడంతోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్‌గా ఇవ్వడం జరిగింది. తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతు పార్టీ కోసం సేవ చేస్తూ అహర్నిశలు కష్టపడుతున్న బాలాజీకి పార్టీ గుర్తించి మరల జాతీయ ఉపాధ్యక్షుడిగా పదవి ఇచ్చినందుకు వారికి టిడిపి మాజీ జిల్లా సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి మర్రిబోయిన వెంకయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాయవరం గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 17)
మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో మంచినీటి పరిస్థితి, పారిశుధ్యం వంటి వాటిని పరిశీలించారు. గ్రామంలో నీటి సమస్య ఉందని, ప్రస్తుతం ట్యాంక్ ఒకటి ఉందని మరో చిన్న ట్యాంకు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వేసవిలో గ్రామం లో నీటి సమస్య లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో రోడ్డు బాగు చేయించాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి బాలమృతం, చిక్కీలు అందుతున్న తీరును గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సచివాలయం, గురుకుల పాఠశాలలను సందర్శించి రికార్డులను విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం అక్కడ జరుగుతున్న విలేజ్ ఇమ్మర్షన్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని తగు సూచనలు చేశారు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ చెత్త రిక్షాలను ప్రతిరోజు ఇంటింటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఐసిడిఎస్ జిల్లా ఇన్చార్జి అధికారి పద్మావతి, ఆర్ డబ్ల్యూ ఎస్, అంగన్వాడీ, పంచాయతీరాజ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జిల్లా టీడీపీ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని శుక్రవారం ఒంగోలు భాగ్యనగర్‌కి వెళ్ళి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి జాల్ల ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ కమిటీ కార్యవర్గ సభ్యులు, షేక్ ఆరీఫా, గార్లపాటి శ్రీనివాసరావు, కసుకుర్తి అంకరాజు, బీరం అరుణరెడ్డి, తంజావూరి శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గుడి ప్రతిష్ట కార్యక్రమానికి మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 17)
మండలంలో అనమనుమూరు గ్రామంలో ఈ నెల 26న అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరగనున్న నేపథ్యంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జంపు హరిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రి రవికుమార్ ను కలిశారు. ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా వారు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తో కలిసి వారు గుడి ప్రతిష్ట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంకమ్మ తల్లి గుడి యొక్క విశిష్టతను జంపు హరిబాబు మంత్రి రవికుమార్ కు వివరించారు. వీలైనంతవరకు కార్యక్రమానికి తప్పకుండా వస్తానని మంత్రి రవికుమార్ వారికి తెలియజేశారు.

## డీఎస్‌బీసీయూ కమిటీ చైర్మన్‌గా కడియం మణికంఠ
### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 17)
ఉమ్మడి ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్‌కు త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా కుంకలమర్రుకు చెందిన కడియం మణికంఠ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న త్రీమెన్ కమిటీ పదవీకాలాన్ని ఆరు నెలలపాటు కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964లోని సెక్షన్ 32(7) ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. కమిటీ చైర్మన్‌గా కడియం మణికంఠ (కారంచేడు), సభ్యులుగా వై పద్మావతి (కొణిజేడు, టంగుటూరు మండలం), కె వెంకట కొండయ్య (వెంకటాయచెరువు, సీఎస్‌పురం మండలం) కొనసాగనున్నారు. ఈ సందర్భంగా త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కడియం మణికంఠ, సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. గొర్రెల పెంపకందారుల సంక్షేమం, అభ్యున్నతికి కమిటీ కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధిలో ఈ కమిటీ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## డీలర్స్ ఈ కేవైసీ కంప్లీట్ చేయాలి





(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 17)
త్రిపురాంతకం మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల మీటింగ్ సమావేశానికి అధ్యక్షు వహించిన మార్కాపురం జిల్లా పౌరసరఫరాల అధికారి అంకయ్య ఎంఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ సార్ స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ సార్ పాల్గొన్నారు. డీలర్స్ అందరు కూడా ఈ కేవైసీ పెండింగ్ అనే త్వరగా కంప్లీట్ చేయాలి 26వ తారీకు నుంచి 30 వ తారీకులకు 65 సంవత్సరాల వాళ్లకే పంపిణీ చేయాలా డీలర్స్ లిస్టు ప్రకారమే పంపిణీ చేయాలి అదనంగా పంపిణీ చేసిన ఎడల డీలర్పై 6 ఏ కేసు నమోదు చేసి తొలగించడమైతది డీలర్ దగ్గర సరుకు అయిపోయిన వెంటనే పక్కన ఉండే షాప్ దగ్గరికి వెళ్లి నిత్యవసరాలు తీసుకోవాలని మర్యాదపూర్వకంగా కార్డుదారుడు తోటి మాట్లాడి షాపు ముందు నేమ్ బోర్డు లు స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి సరుకు ఎక్కడైనా బీరు ఇవ్వలేదని కంప్లైంట్ వస్తే సదర్ డీలర్ పై చర్య తీసుకుంటాము ఈ పాస్ మిషన్ లో పేరు ఎవరిది అయితే ఉంటే వాళ్లే ఫింగర్ ప్రింట్ ఇవ్వాలి సివిల్ సప్లై గూడెం దగ్గరికి వెళ్లి సరుకు తెచ్చుకోవాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్ తరలిస్తే డీలర్ పై ఎలాంటి కేసులు కూడా వెనుకాడమని హెచ్చరించారు. అదే విధంగా రేషన్ దుకాణం ఏ డోర్ నెంబర్ మీద అయితే ఉంటుందో అదే డోర్ నెంబర్ కల్గిన దుకాణం వద్ద మాత్రమే సరుకును దింపుకోవాలన్నారు. అలా చేయని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# వరసిద్ధి వినాయక దేవస్థానంలో దొంగల దోపిడి
# సుమారు రూ.1.50 లక్షల నగదు చోరీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు,ఏప్రిల్ 17)
స్థానిక సీతారామపురం, ఉత్తరము వైపునుండి శ్రీగిరి స్కందగిరి వెళ్ళే మార్గం మొదలులో శ్రీగిరి పై ఉన్న జేసీ గృహమునకు కూతవేటు దూరములో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం వేకువజామున దొంగలు పడి సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు దోచుకున్నారు. అక్కడికి దగ్గరలో ఉన్న వేప అంకమ్మతల్లి దేవస్థానంలో కూడా దోచుకోవడానికి దొంగలు ప్రయత్నించారని అక్కడ ఉన్న కొన్ని ఆధారాలను బట్టి తెలిసింది. స్థానిక భక్తులు ప్రజలు తెలిపిన విధంగా శుక్రవారం వేకువన మూడు గంటల సమయంలో దొంగలు ఆలయ హుండీని తెరచి సుమారు హుండీలో ఉన్న ఒకటిన్నర లక్షల రూపాయలను దోచుకోవడం జరిగిందని, ఈ ఆలయం దాదాపుగా 70 సంవత్సరాలుగా అలారారుచున్నదని, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ ఎంతో మతసామరస్యంతో పూజాది కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వినాయక చవితి పర్వదినం నాడు ఎంతో శోభాయమానంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి గణపతి నవరాత్రి ఉత్సవాల సమయంలో ఈ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలోని హుండీని తెరచి భక్తులు వేసిన కానుకలను భక్తుల సహకారంతో ఎంతో వైభవంగా ఆలయ కేంద్రంగా గణపతి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని, గత 8 నెలలుగా హుండీలో భక్తులు సమర్పించిన కానుకలు సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు ఉంటాయని వాటన్నిటిని దొంగలు దోచుకుపోవడం జరిగిందని, ఈ ప్రదేశంలో దాదాపు రాత్రి 1 గంట వరకు ప్రజల సంచారం ఉంటుందని ఈ దొంగతనం ఒకటి తరువాత జరిగి ఉంటుందని తెలిపారు. ఈ సీతారాంపురం పరిధిలో సీసీ కెమెరాలు లేకపోవడం మరియు పోలీస్ గస్తీ తక్కువగా ఉండటం వలన దొంగలకు ఈ ఆలయ హుండీ దోచుకోవడం సులభమైనదని కనుక సీసీ కెమెరాలు ఏర్పాటు, పకడ్బందీగా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడంతో ఈ సీతారాంపురం పరిధి రక్షణ పరంగా బలీయంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా హిందూ ఆలయాలను దోచుకోవడం పరిపాటిగా మారిందని కనుక పోలీస్ శాఖ ఈ దొంగలను పట్టుకొని శిక్షించాలని హిందూ ఆలయాల రక్షణకు, హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండడానికి తగిన విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సీతారాంపురం ప్రజలు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి భక్తులు కోరుచున్నారు

## రూ.5లతో కడుపు నిండుతోందయ్యా చంద్రబాబు చల్లగా ఉండాలి
### -అన్న క్యాంటీన్ పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి
### -పేదలతో కలిసి భోజనం -రుచి, శుచి ఎలా ఉందంటూ ఎమ్మెల్యే పలకరింపు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)
కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం, పదార్థాల నాణ్యత, క్యాంటీన్‌లో పరిశుభ్రతను దగ్గరగా గమనించారు. పదార్థాలు రుచిగా ఉన్నాయా లేదా, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉందంటూ ఆరా తీశారు. అలాగే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వివరాలు తెలుసుకున్నారు. పేదలు, స్థానిక నేతలతో కలిసి క్యాంటీన్ లోనే ఎమ్మెల్యే భోజనం చేశారు. కూరలు చక్కగా ఉన్నాయని, అందరూ సంతృప్తిగా కడుపునిండా భోంచేస్తున్నారని నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. తక్కువ ధరకే పేదల కడుపు నింపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాగా, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. క్యాంటీన్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, భోజనానికి వచ్చే వారి పట్ల మర్యాదతో వ్యవహరించాలని సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.





## నేడు జలధార-జలహారతి పై అవగాహన
### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 17)
శనివారం ఉదయం 8 గంటలకు మార్కాపురం రేడియో స్టేషన్ రోడ్ నందు అలుగు సెంటర్ వద్ద ప్రతినెల 3వ శనివారం జరుగు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా " జలధార - జల హారతి" పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, తదితరులు హాజరు కానున్నారని తెలియజేశారు.

## బద్వేల్ ప్రాంతంలో వయోజన విద్యాకేంద్రాల ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 17)
లిట్రసి ఇండియాట్రస్ట్ చెన్నై ఆర్థిక సహాయంతో వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటుచేసి చదువు రానివారికి రాత్రిపూట బడుల ద్వారా విద్యను అందించడం కోసం మమ్రే ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవాసంస్థవారు బద్వేల్ ప్రాంతంలో సేవలందిస్తున్నారు. 2024 సంవత్సరంలో మమ్రే ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత ఏడాది కలసపాడు, బద్వేల్ మండలంలో పది గ్రామాలలో ఈ విద్యకేంద్రాలు ఏర్పాటు చేసి విద్యను అందించారు. ఈ ఏడాది బద్వేల్ మండలంలో నందిపల్లి, కొత్తచెరువు, వీరబల్లె, ఫాదర్ వాండర్వాక్ నగర్, బి మఠం మండలంలో ఎన్ గొల్లపల్లె గ్రామాలలో విద్యకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మమ్రే ఫౌండేషన్ అధినేత మరియు వయోజన విద్యాకేంద్రం పీఓ డాక్టర్ సుందరం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ సెయింట్ పాల్ సియస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జి మధుకర్ రాజ్ పాల్గొన్నారు. అలాగే విద్యాబోధనకు అవసరమైన పరికరాలు, పుస్తకాలు, పలకలు, బ్లాక్ బోర్డు, తదితర వస్తువులను ఉచితంగా విద్యా వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రంలో మమ్రే ఫౌండేషన్ సిబ్బంది, విద్యా వాలంటీర్‌లు జింకా శాంతమ్మ, చందన, మాధవి, సౌందర్య, రెడ్డియ్య, గుర్రమ్మ, లక్షుమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్స్ అనైతికమైన, అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
ప్రకాశం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇటీవల ట్రాన్స్‌జెండర్స్ అనైతికమైన, అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, రోడ్ల మీద, వాహనాలపై వచ్చే ప్రయాణికులను ఆపి డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు తాలూకా సీఐ టి విజయకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులు, వ్యాపార స్థలాల వద్దకు వెళ్లి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. శుభకార్యాలు (వివాహాలు, శ్రాద్ధ కార్యక్రమాలు మొదలైనవి) వద్దకు చేరుకొని, అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసి, బెదిరించి, మానసిక ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇలాంటి వికృత చర్యల వల్ల సామాన్య ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర అసౌకర్యం, భయం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇది చట్టవిరుద్ధమైనది, సమాజ సామరస్యానికి హాని కలిగిస్తుందని హెచ్చరించారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ట్రాన్స్‌జెండర్స్ లేదా ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు (బెదిరింపులు, డబ్బు వసూలు, ఇబ్బంది కల్పించడం) చేస్తే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు టెంట్ హౌస్ షాప్ వారు, ఫ్లవర్ డేకరేట్ షాప్ వారు, సప్లయర్స్ షాప్‌ల వారు, వారి వద్ద పని చేసే సిబ్బంది ట్రాన్స్‌జెండర్స్‌కు ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారు. ఇలా ట్రాన్స్‌జెండర్స్ చేయు అసాంఘిక కార్యకలాపాలు (బెదిరింపులు, డబ్బు వసూలు, ఇబ్బంది కల్పించడం)కు సహకరిస్తే, వారి మీద కుడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహాయం కోరుకుంటున్నామన్నారు. ట్రాన్స్‌జెండర్స్ లేదా ఎవరి వలన అయిన ఇబ్బంది కలిగితే, వెంటనే పోలీస్ ఎమర్జెన్సీ నంబర్ 112 కి కాల్ చేయండన్నారు. మీ ఫిర్యాదిని రికార్డ్ చేసి, తక్షణ చర్య తీసుకుంటామన్నారు. మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఒంగోలు తాలూకా ప్రజల సురక్ష మా మొదటి ప్రాధాన్యత, సహకరించండి, సమాజాన్ని రక్షించండన్నారు.

# ప్రతిభకు చేయూత

# కమ్మవారి సేవా సంఘం చేయూత అందించిన

**పేద విద్యార్థుల ప్రతిభ మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది**

**కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**

కమ్మవారి సేవా సంఘం పేద విద్యార్థులకు అందించిన చేయూత ఉత్తమ ఫలితాల దిశగా రావటం తమలో ఆత్మవిశ్వాసాన్ని, మరింత చేయూత ఇవ్వాలనే ఆలోచనలకు ప్రేరణ ఇస్తుందని కమ్మవారి సేవా సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం తరఫున ఇంటర్మీడియట్ చదువుతున్న మొత్తం 52 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించిన వారు కావటం గర్వంగా ఉందన్నారు. ఇందులో 17 మంది విద్యార్థినులకు పూర్తిగా ఫీజు చెల్లించి ఒంగోలు శ్రీ ప్రతిభ కళాశాలలో చేర్పించడం జరిగిందని, ఈ నెల 14వ తేదీన వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి మార్కులు సాధించారని తెలియజేయుటకు సంతోషించుచున్నామన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన పదిమంది విద్యార్థులలో ఐదుగురికి 970 మార్కులు పైగా సాధించారు వీరిలో శ్రీ హర్షిని జూనియర్ కళాశాల ఒంగోలులో చదివిన ఈర్ల వెంకట ప్రవీణ్ కుమార్ 982 మార్కులతో అత్యుత్తమ ఫలితాన్ని సాధించారన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం



చదివిన 42 మంది విద్యార్థులలో అత్తులూరి బాలవర్ధన్ 465 మార్కులతో స్టేట్ ఐదవ ర్యాంకు, శ్రీ ప్రతిభ కళాశాల ఒంగోలులో చదివిన బోడపాటి రిషేంద్ర బాబు 463 మార్కులతో స్టేట్ ఏడవ ర్యాంకు సాధించారు. అదే విధంగా 450 మార్కులు పైగా ఎనిమిది మంది 440 మార్కులు పైగా 11 మంది ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తంగా 400 మార్కులు పైగా 80 శాతం మంది విద్యార్థులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాభినందనలు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వన్ కే డోనర్స్ క్లబ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న సభ్యులకు మాకు సహకరించిన వివిధ కళాశాలల యాజమాన్యాలకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి అలా హనుమంతరావు, వన్ కె డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లీడ్ నేషనల్ అవార్డు గెలుచుకున్న నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)**

నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ కందుకూరు వారు లీడ్ జాతీయస్థాయి అవార్డును పొందారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ వి షాలినిరెడ్డి, యాజమాన్యం వి మర్రెడ్డిలకు లీడ్ జాతీయ స్థాయి శిక్షా అవార్డును లీడ్ బృందం చేతుల మీదగా ప్రధానం చేయడం జరిగినది. ఈ అత్యుత్తమ ప్రతిభా అవార్డును సాధించిన నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కు యాజమాన్యానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని శుక్రవారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనార్దన్ ముందుగా టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలు వారి దృష్టికీ తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధానంగా జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు, టీచింగ్ సిబ్బంది సమస్యను తీర్చాలని కోరారు. ఒంగోలు నగరంలోని నల్ల కాలువ, పోతురాజు కాలువ అభివృద్ధికి త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. కొత్తపట్నం మండలంలోని కే పల్లెపాలెంలోని ఎంపీపీ స్కూల్‌ని జడ్పీ స్కూల్‌గా అప్ గ్రేడ్ చేయాలని, ఒంగోలు నగరంలోని సెంట్రల్ లైబ్రరీ ని ఆధునీకరించి డిజిటల్ లైబ్రరీగా మార్చుటకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం, పూర్తి సహకారం అందించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలపై లోకేష్ కూడా ఒంగోలు అభివృద్ధిలో తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# చాగల్లు ఎస్టీ కాలనీలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 17)**

మండల పరిధిలోని చాగల్లు పంచాయతీ చాగల్లు 3 ఎస్టీ కాలనీలో శుక్రవారం సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ కె. రమాదేవి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిల్లలు గర్భిణీలు బాలింతలు 18 నుంచి 45 సంవత్సరాల స్త్రీలు పాల్గొన్నారు వీరికి ఉమ్మడి కుటుంబంలో కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అలాగే భార్యాభర్త పిల్లలు చిన్న కుటుంబాలు ఉండడంవల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది. ఉమ్మడి కుటుంబం వలన కుటుంబాలలో సంతోషంగా అందరూ కలిసిమెలిసి జీవించడంలో ఉండే ఆనందం, అందరూ కలిసి మెలసి వంటలు చేసుకోవడం ఆరోగ్యకరమైన అనుభూతులు కలిగి ఉంటాయి. అమ్మమ్మ నాన్నమ్మలా చేసే పాతకాలపు వంటలు బలమైన ఆహారం అందుతున్నందున దానివలన మనకు ఆరోగ్యం బాగుంటుంది. బయట దొరికే జింక్ ఫుడ్స్ వలన మనకు అనారోగ్యం కలుగుతుంది, పానీపూరీలు, చాట్ మసాలాలు, నూడిల్స్ తినడం వలన క్యాన్సర్ ఊబకాయం రక్తహీనతకు గురవుతారు. అందువలన ఎలాంటి ఆహారాన్ని బాలింతలు గర్భిణీలు పిల్లలు తినడం వలన కలిగే నష్టాలు వివరించారు. ఈ మీటింగ్ సెక్టార్ సూపర్వైజర్ కే రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ఏ నాగమణి, ఎస్ మాధవి, సిహెచ్ లలిత, ఆయాలు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రుణ, జీవనోపాదుల ప్రణాళికపై శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఏప్రిల్ 17)**




స్థానిక వెలుగు కార్యాలయం నందు లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో శుక్రవారం గ్రామ సంఘ సహాయకులకు, ఈనారీలు, సిఆర్పిలకు వార్షిక రుణ, జీవనోపాదుల ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రుణ ప్రణాళికను తయారు చేయటానికి ముందుగా గ్రూపులు డేటా మొత్తం కరెక్ట్ గా ఉందా లేదా అనేది వెరిఫై చేసుకొని ఎక్కడైనా మెంబెర్స్ తొలగిన వారిని గ్రూపు నుంచి తొలగించి కొత్తవారిని యాడ్ చేసిన తర్వాత మాత్రమే సర్వే స్టార్ట్ చేసుకోవాలని తెలిపారు. ఏపీ మనవరాలు మాట్లాడుతూ ప్రతి వివో కి ఖచ్చితంగా 20 మంది మహిళలు ఎంటర్ ప్రెన్యూర్ గా ఉండాలని అలాగే తీసుకున్న రుణం లో 50 శాతం జీవనోపాదులకి కేటాయించే విధంగా గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించి సరైన పద్ధతిలో సంఘాల రుణప్రణాళికలను తయారు చేసుకోవాలని తెలియజేసార్న? ఈ రుణ ప్రణాళిక సంబంధించి బ్యాంకు నిధులు, అలాగే స్త్రీ నిధి ఉన్నతి ,సిఐఎఫ్ మరియు గ్రూప్ పొదుపులువీటికి సంబంధించి ఎవరికి ఏ నెలలో ఎంత మొత్తంలో కావాలి అనేది రుణప్రాణాళికలను తయారు చేసుకోవాలని ఈ ప్రణాళికను ఈనెల 20వ తారీకు నుంచి మొదలుపెట్టి వచ్చే నెల పదో తారీకు లోపు కంప్లీట్ చేయాలని కాబట్టి గ్రూప్ సభ్యులందరికి ముందుగా అవగాహన కల్పించి మాత్రమే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ సహాయకులు ఈనారీలు, సీసీలు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సామాగ్రి పంపిణీ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఎగ్ కార్ట్ పథకం కింద లబ్ధిదారులకు సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా వారు గౌరవ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు రూ.50,000 విలువైన ఎగ్ కార్ట్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, స్వయం ఉపాధి ద్వారా స్వంత వ్యాపారాలను ప్రారంభించి అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రతి మహిళా ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ఎగ్ కార్ట్ కిట్‌లో బండి నిర్వహణకు అవసరమైన వంట సామాగ్రి సహా మొత్తం 16 రకాల వస్తువులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి విజయలక్ష్మి, పీడీసీసీ చైర్మన్ సీతారామయ్య, మెప్మా ఒంగోలు కార్పొరేషన్ సీఎంఎం డి. సంతోష్ కుమార్, టీఈ ఎల్‌హెచ్ సంపత్, టీఈ ఐబీ రఘు పాల్గొన్నారు.

## అద్దంకిలో విస్తృతంగా పర్యటించిన డిపిఓ







**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 17)**

మండలంలోని తిమ్మాయపాలెం గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ శుక్రవారం డిపిఓ వెంకటేశ్వరరావు సందర్శించారు. జల హారతి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చెరువులు, కాలువలను ఆయన పరిశీలించారు. చెరువులో పూడిక తీయించాలని దీని ద్వారా గుండ్లకమ్మ వాకి నుంచి వచ్చే నీరుకు ఆటంకం ఉండదని ఆయన అధికారులకు సూచించారు. గ్రామంలో ప్రత్యేకంగా శానిటేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్వహణ తీరును వెంకటేశ్వరరావు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో తాగునీటి నాణ్యతను గుర్తించేందుకు టెస్టింగ్ నిరంతరం నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం మల్లవరం గ్రామంలో చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.




# ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 17)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం మరియు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండ సహకారంతో ఈనెల 20వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలియజేశారు. పట్టణంలోని సెయింట్ మార్క్ లూథరన్ జూనియర్ కాలేజ్ చర్చ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళా నందు 14 ప్రముఖ కంపెనీలు హాజరవుతాయని చెప్పారు. జాబ్ మేళా నందు దక్షిణ రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉంటుందని వారి పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి వివరాలకు 9100566581, 7981443777 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# 179 మంది వీఓఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు
## టెక్నాలజీని నిత్యం ఫాలో అవ్వండి
## పొదుపు గ్రూపులను మరింత బలోపేతం చేయాలని సూచన

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల వివోఏ లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరగగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 179 మందికి ఫోన్లు అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పొదుపు గ్రూపులకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, అప్పటినుంచి మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా రుణాలు అందిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఒక్కొక్క గ్రూపుకు గరిష్టంగా 20 లక్షలు వరకు బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయన్నారు. గతంలో రుణాలు తీసుకున్న మహిళలు పాడిపరిశ్రమ కోసం వాటిని ఉపయోగించుకునే వారని, ప్రస్తుతం వ్యాపారాల మీద దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు సంపాదించుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. వివోఏలు ప్రతి మహిళను పొదుపు గ్రూపుల్లో చేర్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వారిలో చైతన్యాన్ని కలిగించాలన్నారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కులు వాటాలు కల్పించారని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుతో మహిళలకు అండగా నిలిచారని అన్నారు. అలాగే స్థానిక సంస్థల్లో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించారని



చెప్పారు. ప్రస్తుతం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఆమోదం పొందబోతోందని, ఇది మహిళామూర్తులు సాధించిన విజయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోజు రోజుకు మారుతున్న టెక్నాలజీ పై విఏవోలు అవగాహన పెంచుకొని విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇంచార్జ్ ఎంపీడీవో ఓబులేసు, కందుకూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మేడికొండ కెజియా, ఉలవపాడు అధ్యక్షురాలు సుగుణమ్మ, ఏపిఎంలు సింహాద్రిరావు, సురేష్, కృష్ణయ్య, చినబాబు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.







## మేదరమెట్లలో జనగణన పై ఫీల్డ్ సర్వే





**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 17)**

మే ఒకటో తేదీ నుంచి జనగణన సర్వే జరగనున్న నేపద్యంలో మేదరమెట్లలో శిక్షణలో ఉన్న ఎనిమిరేటర్స్ కు ఫీల్డ్ ట్రైనర్స్ హరిబాబు, ప్రసాద్ లు శుక్రవారం జనగణన నమోదుపై ఇంటింటికి వెళ్లి డెమో కార్యక్రమం నిర్వహించారు. సిబ్బందిచే జనగణనలో ఏ అంశాలు నమోదు చేయబడి ఉంటాయి అనే దాని గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ట్రైనర్స్ హరిబాబు, ప్రసాద్ లు మాట్లాడుతూ గ్రౌండ్ లెవెల్ లో ఎనిమిరేటర్స్ కు అవగాహన కల్పించేందుకు డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెప్పారు. దీంతో ప్రజలకు కూడా జన గణనలో ఏఏ అంశాలు ఉంటాయో ప్రజలకు కూడా తెలుస్తుందని వారు తెలియజేశారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## పిల్లలకు జంక్ ఫుడ్ వద్దు అంటూ అవగాహన ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 17)**

దేశాయపేటలోని విఘ్నేశ్వర కాలనీ నందు శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ ఝాన్సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలావతి పాల్గొని చిన్నారుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పిల్లలకు జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్ వంటివి ఇవ్వకూడదని ఆమె తెలియజేశారు. జంక్ ఫుడ్ వలన చిన్న వయసులోనే వారు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా సెల్ ఫోన్ లను పిల్లలకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తెపురంలో జూద శిబిరం పై పోలీసుల మెరుపు దాడి

### ఏడుగురు అరెస్టు
### రూ.1.24 లక్షలు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 17)**

తర్లుపాడు మండలం పత్తెపురం గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఒక జూద కేంద్రం పై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు జూదరులను అరెస్టు చేయడంతో పాటు భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పత్తెపురం గ్రామ పరిసరాల్లో పెద్ద ఎత్తున పేకాట సాగుతోందని పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, తర్లుపాడు ఎస్ఐ బి బ్రహ్మనాయుడు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జూదమాడుతున్న వ్యక్తులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు పోలీసుల కథనం ప్రకారం ఈ దాడిలో ఈ నగదు రూ.1,24,700 వాహనాలు 3 మోటార్ సైకిళ్లు 7 సెల్ ఫోన్లు అరెస్టయిన ఏడుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, జూదం, కోడి పందాలు వంటివి నిర్వహిస్తే సహించేది లేదని ఆయనహెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివరాం, జనార్దన్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 17)**

పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో పొదిలి జనసేన మండల నాయకులు ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు జనసేన పార్టీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే నాయకుడు హల్చల్ జహీర్ ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 కిలోల భారీ కేక్ ని దగ్గరుండి తీసుకొచ్చి అన్ని ఏర్పాట్లు చేసి పొదిలి జనసేన యువ నాయకులు షేక్ మదర్ వలి, నాగార్జున లు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు షేక్ మదర్ వలి, నాగార్జున, మద్దల శ్రీను, ఈ శైలజ, ఉమా మహేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 17)**



మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయ ప్రాంగణం నందు శుక్రవారం ఉత్తమ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు వైద్యాధికారిణి డాక్టర్ వి ప్రియాంక, డాక్టర్ వలి, జ్యోతిర్మయి, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 100 మందిని పరీక్షించి వారికి తగిన మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయం చేయాలంటూ రాస్తారోకో ట్రాఫిక్‌కు అంతరాయం

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 17)**

చక్రాయపాలెం వద్ద గురువారం రెండు ద్విచక్ర వాహనాలను కారు ఢీ కొట్టి కొటికలపూడి శ్రీను, షేక్ సాంబయ్యలు మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం వారి కుటుంబ సభ్యులు అద్దంకిలోని భవాని సెంటర్ వద్ద తమకు న్యాయం చేయాలంటూ రాస్తారోకో నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కారులో ఉన్న వ్యక్తి మద్యం తాగి రాష్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ చేసినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు వలన మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయని మృతుని భార్యలు ఆవేదన వ్యక్తం చేశారు. యాక్సిడెంట్ చేసిన వ్యక్తిని తమకు చూపించాలంటూ వారు డిమాండ్ చేస్తుంది. తమ భర్తల మృతితో పిల్లలతో పాటు తాను ఒంటరినయ్యానని కన్నీరు మున్నీరయ్యారు. తమకు ఎవరు దిక్కు అంటూ బోరన విలపించారు. వారి రోదనలు చుట్టుపక్కల వారిని కలచి వేసాయి. దీంతో కొద్దిగా సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని న్యాయం జరిగేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు.





## ఫోర్జరీ పత్రాలతో ఆస్తి మోసం ఇద్దరు అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 17)**

సత్య టౌన్‌షిప్‌లోని ప్లాట్‌కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి ఆస్తి మోసానికి పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులను బద్వేల్ అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొగ్గవరపు ఓబులేషు, పగిడి బాలరాజులు విదేశాల్లో ఉన్న యజమాని చెరుకూరి శ్రీహరి కుటుంబాన్ని మోసం చేసి అసలు పత్రాలు దొంగిలించి, నకిలీ సంతకాలతో 2017 నాటి సేల్ అగ్రిమెంట్లు సృష్టించారు. ఆస్తిని అక్రమంగా విక్రయించి రూ.12 లక్షలు పొందినట్లు గుర్తించారు. శుక్రవారం ఉదయం అబ్బుషాహెబ్‌పేట క్రాస్ రోడ్ వద్ద ఎస్ఐ టివిఎన్ చిరంజీవి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# గంజాయి వంటి మాదకద్రవ్యాలు నేరాల నియంత్రణే లక్ష్యం

## ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు








**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)**
మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో లింగసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద పవని గ్రామంలో, పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో ఆపరేషన్ వజ్రాప్రహార్‌లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, కందుకూరు సిఐ అన్వర్ బాషా, లింగసముద్రం ఎస్ఐ రాంబాబు, వివి పాలెం ఎస్ఐ మరిది నాయుడు, కందుకూరు టౌన్ ఎస్ఐ నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్ఐ బాలకృష్ణ, 42 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, గంజాయి కేసుల్లోని పాత ముద్దాయిల ఇళ్లు మరియు ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 44 మోటార్ సైకిల్, మూడు ఆటోలు మరియు ఒక కారు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు మరియు వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, వ్యాపారులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గంజాయిని పారదోలుదాం -- డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గంజాయి , మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.



# డాక్టర్ పాములపర్తి రామారావుకు ఘన సన్మానం

## పేదలపాలిటీ కరుణామూర్తి డాక్టర్ రామారావు



### డాక్టర్ పాములపర్తి రామారావు కలిసిన బద్వేల్ వాసులు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 17)**
పేదల పాలిట కరుణామూర్తిగా డాక్టర్ పాములపర్తి రామారావు అనేక రాష్ట్రాలలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో ఆయన ఆధర అభిమానాలు పొందడం సంతోషకరమని విద్యావేత్త సివి నాగేశ్వరరావు, వార్త జాతీయ దినపత్రిక బద్వేల్ అర్బన్ రిపోర్టర్ వల్లం కొండు వెంకట రమణ అన్నారు. శుక్రవారం వరంగల్ లోని ప్రజా వైద్యులు డాక్టర్ పాములపర్తి రామారావుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అనంతరం కడప జిల్లా బద్వేల్ నుండి వచ్చిన పలువురికి ఆయన ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా సివి నాగేశ్వరరావు, రమణ మాట్లాడుతూ ప్రజా వైద్యుడు డాక్టర్ పాములపర్తి రామారావు వేలాది మందికి వెన్నుపాము సమస్యల నుంచి విముక్తి కలిగేలా చేస్తున్నారు. వరంగల్ నగరం అనగానే చారిత్రక కట్టడాలే కాదు, రూపాయి ఖర్చు లేకుండా వేలాది మంది రోగుల నొప్పులను నయం చేస్తున్న డాక్టర్ పాములపర్తి రామారావు కూడా గుర్తుకు వస్తారన్నారు. గత మూడు దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఎందరో పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నాయి.

**సేవా నేపథ్యం :** రామారావు వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. తన తండ్రి, ప్రముఖ రచయిత పాములపర్తి సదాశివరావు గారి స్ఫూర్తితో వైద్యవృత్తిని కేవలం సేవగానే భావించి కొనసాగిస్తున్నారు.

**ప్రత్యేకత (డిస్క్ మానేజ్మెంట్) :** ఎంఆర్ఐ, సిటీ స్కాన్ వంటి ఖరీదైన రిపోర్టులు లేకుండానే, కేవలం చేతి వేళ్లతో తాకి వెన్నుపూసలో ఎక్కడ సమస్య ఉందో ఆయన చెప్పగలరన్నారు. 'డిస్క్ బల్జ్' లేదా 'స్లిప్ డిస్క్' సమస్యలకు శస్త్రచికిత్స లేకుండా కేవలం తన ప్రత్యేకమైన ఆయుర్వేద మసాజ్ టెక్నిక్ ద్వారా ఉపశమనం కలిగిస్తున్నారన్నారు.

**చికిత్స అందించే వ్యాధులు :** సయాటికా, నడుము నొప్పి, మెడ నొప్పి, కీళ్ల నొప్పులు, పక్షవాతం రోగుల దగ్గర ఆయన ఎలాంటి ఫీజు తీసుకోరు. ఎవరైనా స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలనుకుంటే, అక్కడ ఉన్న హుండీలో వేయవచ్చన్నారు. ఆ నిధులను కూడా పేద రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడానికే ఉపయోగిస్తారు.

**అంతర్జాతీయ గుర్తింపు:** కేవలం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుండి, అలాగే విదేశాల నుండి కూడా రోగులు ఆయన దగ్గరకు చికిత్స కోసం వస్తుంటారు.

"అపర ధన్వంతరి.. ప్రజా వైద్యుడు డాక్టర్ పాములపర్తి రామారావు"

ప్రస్తుత కాలంలో వైద్యం అంటే వ్యాపారంగా మారిపోయిన తరుణంలో, వరంగల్ నగరం ఒక అపురూపమైన మానవతావాదికి నిలయంగా మారింది. ఆయనే డాక్టర్ పాములపర్తి రామారావు. "వైద్యో నారాయణో హరిః" అనే మాటకు నిలువెత్తు రూపంగా నిలుస్తూ, వేలాది మందికి వెన్నునొప్పి మరియు సయాటికా వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తున్నారు. పదవీ విరమణ చేసినా విశ్రాంతి తీసుకోకుండా, ప్రతిరోజూ వందలాది మంది రోగులకు ఉచితంగా సేవలందిస్తున్నారు. ఎటువంటి శస్త్రచికిత్స లేకుండా, కేవలం ఆయుర్వేద పద్ధతులతో ఆయన చేసే చికిత్స అద్భుత ఫలితాలను ఇస్తోందని రోగులు నమ్మకంగా చెబుతారు. ముఖ్యంగా డిస్క్ సమస్యలతో నడవలేని స్థితిలో వచ్చిన వారు కూడా ఆయన చికిత్సతో తిరిగి ఆరోగ్యంగా నడుచుకుంటూ వెళ్లడం విశేషం. డబ్బు కంటే రోగి ఆరోగ్యమే మిన్న అని నమ్మే రామారావు సేవలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వము ఇలాంటి సేవా మూర్తికి కేంద్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తింపు లభించాలని వారు కోరారు. అనంతరం డాక్టర్ పాములపర్తి రామారావుకు శాలవాతో సత్కరించి పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి వరలక్ష్మి,వల్లం కొండు ధనలక్ష్మి, చాటకొండు రమాదేవి, చెక్క చంద్ర మోహన్, దేవతి దస్తగిరమ్మ, ఇమ్మడిశెట్టి మురళి, సెంచరీ ఫైనల్ కంపెనీ ఇంజనీర్ టెక్నికల్ డిపార్ట్మెంట్ హుస్సేన్ సాహెబ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే వరంగల్ ప్రాంతంలోని శ్రీ భద్రకాళి అమ్మవారు, వేయి స్తంభాల దేవాలయం మహాశివుడు, గోవిందరాజుస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు.





## చిన్నబ్బాయి మృతి పై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 17)**



హనుమోజిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆరె చిన్నబ్బాయి (తాత) మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. చిన్నబ్బాయి మృతి తెలుగుదేశం పార్టీకి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అనునిత్యం కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 17)**
ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమైతేనే బయటకు రావాలని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కె కీర్తి సరోజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని హసంతరావూరు పిహెచ్సి పరిధిలోని కడవకుదురు గ్రామంలో వడదెబ్బ పై ఆమె ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలు ఉదయం10 నుండి 3గంటల వరకు ప్రజలు ఎండలో తిరగకూడదని, డీ హైడ్రేట్ అయిన వారు ఓఆర్ఎస్ ద్రావణం గాని, చిటికెడు ఉప్పు కలిపినా మజ్జిగ త్రాగాలని వడదెబ్బ తీవ్రంగా ఉన్నవారు సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరధానం, 104 సిబ్బంది పొదిలి రాఘవ, ఏఎన్ఎం, ఎమ్ఎల్‌హెచ్‌పి, ఆశలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఉడా ఛైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**
జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్‌ని శుక్రవరం ఒంగోలులోని తన నివాసంలో పొదిలి మండల జనసేన నాయకులు హల్చల్ జహీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుండి నాయకత్వం వహిస్తూ, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. మీకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జహీర్ తెలిపారు.

## కొమరోలులో జనగణనపై శిక్షణ శిబిరం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 17)**
దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా కొమరోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని చార్జ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఫీల్డ్ ట్రైనర్లు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ఎ విశ్వరూపాచారి సర్వే నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రతి గృహాన్ని సందర్శించి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. మండలంలో మొత్తం 83 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.